


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 275. ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ శనివారం.19.07.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## చంద్రబాబూ..మా ప్రాజెక్టుల్ని అడ్డుకోవద్దు

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి /పెంట్లవల్లి.అమృత్ తెలంగాణ: తెలంగాణలోని ప్రాజెక్టులను అడ్డుకోవద్దని ఏపీ సీఎం చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. "మీరు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాలమూరు-రంగారెడ్డి మొదలైంది. మీ కాలంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులను అడ్డుకోవడం ఏం న్యాయం? మీకు విజ్ఞప్తి చేస్తున్నా.. పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను అడ్డుకోవద్దు. మీరు బాధ్యతగా ఉండండి. మమ్మల్ని బతకనీయండి. రాయలసీమ ఎత్తిపోతలను రద్దు చేయండి" అని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవల్లి మండలంలోని జటప్రోలులో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలోకంటే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే తెలంగాణ ప్రాజెక్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. పాలమూరు ప్రజలను ఆయన్ని ఎంపీగా గెలిపిస్తే, ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని అన్నారు. 2034 వరకు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పాలమూరు బిడ్డే ఉంటాడని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని కేసీఆర్ తన డైరీలోనో, గుండెల పైనో, లేక ఆయన కొడుకు గుండెల పైనో రాసుకోవాలని చెప్పారు. పాలమూరు నుంచే ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతూ, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తానని తెలిపారు. రెండున్నరేండ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదేనన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందల కోట్లయినా ఖర్చు చేస్తామనీ, ఈ ఏడాది డిసెంబర్ 9 లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాంమని అన్నారు. ఆడబిడ్డల ఆర్థికాభివృద్ధికి వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని, ఏడాది తిరిగేలోపు 2.85 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి దేశంలోనే రికార్డు సాధించామన్నారు. జనగణనలో కులగణన చేసే విధంగా కేంద్రంపై ఒత్తిడి




తెచ్చామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామని వివరించారు.మాజీ సీఎం కేసీఆర్ వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి, మాట తప్పారన్నారు. సమాజంలో సగం జనాభాగా ఉన్న మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం పారదర్శకంగా ముందుకు నడుస్తోందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమం, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. కొల్లాపూర్‌లో రూ.170 కోట్లతో ఇండ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేయాలన్న ఆలోచన గతంలో ఎవరూ చేయలేదని పాడి పరిశ్రమ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఇంటిగ్రేడెట్ రెసిడెన్షియల్ పాఠశాలలో అందరికీ నాణ్యమైన విద్య అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నటుడు ఫిష్ వెంకట్ కన్నుమూత




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ (53) కన్నుమూశారు. మూత్రపిండ సంబంధిత వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆయన శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. రెండు కిడ్నీలూ చెడిపోవడంతో డయాలసిస్ కోసం కుటుంబ సభ్యులు ఆయన్ను కొన్ని రోజుల కిందట ఆస్పత్రిలో చేర్చారు. రెండు కిడ్నీలు మార్పిడి చేయాలని వైద్యులు తెలిపారని ఆయన కుమార్తె ఇటీవల మీడియాకు వెల్లడించిన విషయం తెలి సిందే. వైద్యసేవలు పొందలేని దీనస్థితిలో ఉన్నా మని, దాతలు ఎవరైనా సాయం చేయాలని ఆమె కోరారు. ఇంతలోనే ఆయన మృతి చెందడం విచారకరం. వెంకట్ వందకు పైగా చిత్రాల్లో హాస్య నటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినీప్రియులను అల రించారు. ఆది, దిల్, బన్నీ, అత్తారింటికి దారేది, లక్ష్మీ, చెన్నకేశవరెడ్డి, గబ్బర్‌సింగ్, డీజే టిల్లు, కింగ్, డాన్ శీను, మిరపకాయ్, దరువు, సుప్రీమ్ తదితర హిట్ చిత్రాల్లో నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన చివరి చిత్రం 'కాఫీ విత్ ఏ కిల్లర్'.

వెంకట్ అసలు పేరు మంగిలపల్లి వెంకటేష్. ఆయన స్వస్థలం మచిలీపట్నం. తొలుత ఫిష్ వెంకటేశ్‌గా పిలిచేవారు. నటుడు అయ్యాక ఆయన పేరు ఫిష్ వెంకట్‌గా మారింది. గతంలో సాదాసీదా చేపల వ్యాపారిగా ఉన్న వెంకట్‌కు 1989లో ఓ మిత్రుడి ద్వారా నిర్మాత మాగంటి గోపీనాథ్ పరిచయమ్యారు. ఆయన 1991లో నిర్మించిన జంతర్ మంతర్ చిత్రంలో వెంకట్‌కు తొలిసారి నటించే అవకాశం వచ్చింది. అయితే అప్పట్లో పెద్దగా గుర్తింపు రాకపోయిప్పటికీ నటనపై ఆసక్తితో అడపాదడపా కొన్ని సినిమాల్లో నటించారు. అయితే 2002లో ఎన్టీఆర్ హీరోగా వీవీ వినాయక్ తీసిన 'ఆది' సినిమాతో వెంకట్‌కు గుర్తింపు వచ్చింది. ఆ చిత్రంతోనే సినీ పరిశ్రమలో నిలుదొక్కుకున్నట్టు గతంలో వెంకట్ పేర్కొన్నారు. సినీ పరిశ్రమలో తనకు వీవీ వినాయక్ గాడ్‌ఫాదర్ అని ఆయన గతంలో పలుమార్లు చెప్పారు. 'ఆది' చిత్రంలో వెంకట్ పాత్రకు మంచి గుర్తింపు వస్తుందని, ఇండిస్ట్రీలో ఇక వెనక్కి తిరిగే చూసే అవకాశం ఉండదని వీవీ వినాయక్ అన్నారట. నటుడు శ్రీహరి తనను ఎంతో ప్రోత్సహించారని, ఆయనతో తనకు ఎంతో అనుబంధం ఉండేదని వెంకట్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రస్తుతం వెంకట్ కుటుంబం హైదరాబాద్‌లోని రాంనగర్‌లో నివాసం ఉంటోంది.

## నీళ్లు బాబుకు..నిధులు రాహుల్‌కు..

ఖమ్మం : అమృత్ తెలంగాణ: నీళ్లు చంద్రబాబుకు.. నిధులు రాహుల్‌కు.. తెలంగాణ ప్రజలకు బూడిదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన పాలనపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ హయాంలో ప్రతీది నిర్వీర్యం అయిందన్నారు. బనకచర్ల విషయంలో తెలంగాణ ప్రయోజనాలు తాకట్టుపెడితే బీఆర్ఎస్ ఊరుకోదని తెలిపారు. 1968 టీఎంసీల నికర, 1950 టీఎంసీల మిగులు జలాలను తేల్చాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్ర వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వివరాలు కేటీఆర్ మాటల్లోనే..

"గుంపు మేస్త్రీ నోట్లో నుంచి కంపు తప్ప.. నికృష్టపు మాటలు తప్ప.. ఏమీ రావు అని తేలిపోయింది. ఒకరోజు ఫోన్ ట్యాపింగ్, మరో రోజు ఫార్ములా ఈ, ఇంకోరోజు డ్రగ్స్, కాదంటే కాళేశ్వరం, లేదంటే కేసీఆర్.. 20 నెలల్లో ఈ రాష్ట్రముఖ్యమంత్రిగా ఉన్న ఆయన కేసీఆర్ జపం చేయటం, డైవర్షన్ ట్యాక్టిక్స్, హెడ్‌లైన్, డెడ్‌లైన్ మేనేజ్‌మెంట్ తప్ప చేసిందేంది. ముఖ్యమంత్రై రెండేండ్లయింది. మీ వల్ల వీసమెత్తయినా లాభం పొందిన మనిషిని గానీ, వర్గాన్ని గానీ చూపెడుతారా..? రేవంత్‌రెడ్డి వల్ల బాగా లాభప డింది ఎవరయ్యా అంటే చిల్లర గాసిప్స్ వెబ్‌సైట్లు, యూట్యూబ్ చానళ్లు, దిక్కుమాలిన థంబ్‌నేల్‌ను నడుపుకునే కొందరు మాత్రమే.. 20 నెలల్లో టన్నుల కొద్దీ కేసులు పెట్టిండు.. గుండుపిన్నంత ఆధారం దొరికిందా? తప్పు చేస్తే కదా.. భయపడటానికి.. మేము ఏమి తప్పు చేయలేదు కాబట్టే.. దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్ష పెట్టన్న.. మొదటి రాజకీయ నాయకున్ని నేనే. ఓటుకు నోటు కేసులో డబ్బులు తీసుకోలేదు.. ఇవ్వలేదని.. లై డిటెక్టర్ దగ్గర చెప్పే దమ్ము నీకుందా..?" అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ వ్యాఖ్యానించారు.

ఇదిగో పులంటే.. అదిగో తోకనేలా.. ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం

ఈమధ్య ఇదిగో పులంటే.. అదిగో తోకనేలా ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం నడుస్తోందని కేటీఆర్ అన్నారు. ఈ హీరోయిన్, ఆ హీరోయిన్, ఈయన డ్రగ్గులు వాడాడు.. ఆయన డ్రగ్గులు వాడాడు.. ఒక్కడంటే ఒక్కడు ఈ ప్రభుత్వంలో వ్యక్తిగానీ, అధికారిగానీ చెప్పారా అని నిలదీశారు. ఫలానా ఆయన ట్యాపింగ్ చేశాడని ఎవరైనా చెప్పారా? ఏంటీ న్యూసెన్స్ అని ప్రశ్నించారు.

లోకేశ్‌ను కలిస్తే తప్పేంటి?

అర్ధరాత్రిపోయి నేను లోకేశ్‌ను కలిశానంట..! తాము ఏది చేసినా బాజాప్తుగా చేస్తామని, బేజాప్తుగా చేయాల్సిన కర్మ లేదని కేటీఆర్ అన్నారు. లోకేశ్ ఏమైనా అంతరాష్ట్ర దొంగనా? నీలెక్క సంచులు మోసినోడా? అని సీఎంను ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు. లోకేశ్‌ను కలవలేదు.. కలిస్తే తప్పేంటని అన్నారు. లోకేశ్‌తో తనకు సత్సంబంధాలున్నాయని తెలిపారు. ఆరు గ్యారంటీలు మర్చిపోదామా.. 420 దొంగ హామీలు మర్చిపోదామా.. అని ప్రశ్నించారు. ముసలోళ్లకు ఇస్తనన్న రూ.4వేల పెన్షన్, రైతులకు ఇస్తానన్న బోనస్ మర్చిపోదామా అని ప్రశ్నించారు. 'దుబారులో ఎవడో చనిపోతే దాన్ని తనకు అంటగట్టడమేంటి.. రాష్ట్ర ముఖ్యమంత్రివా..? శవాల మీద పేలాలు ఏరుకునే దౌర్భాగ్యుడివా? అని తూలనాడారు.

దొంగతనం చేయటం.. దొరికిపోవటం రేవంత్ స్పెషాలిటీ

దొంగతనం చేయటం.. దొరికిపోవటం.. రేవంత్‌రెడ్డి స్పెషాలిటీ అని కేటీఆర్ విమర్శించారు. సీఎం బనకచర్ల అంశమే రాలేదంటాడు.. ఆంధ్రా మంత్రి రామానాయుడు మొదటి అంశమే బనకచర్ల అని చెప్పారు. చంద్రబాబు డైరెక్షన్




ఇచ్చారు.. రేవంత్ ఓకే అన్నడు.. 30 రోజుల్లో కమిటీ వేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాలను, గోదావరి జలాలను పూర్తిస్థాయిలో చంద్రబాబుకి తాకట్టుపెట్టారని, దొరికిపోగానే మళ్లీ డైవర్షన్ స్టార్ట్ చేశారని అన్నారు. చిట్‌చాట్‌లో ప్రజలకు పనికొచ్చే ఒక్కమాట కూడా రేవంత్ మాట్లాడలేదని తెలిపారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా దోచుకుంటున్న అనుముల బ్రదర్స్, మీవాళ్లు కలిసి డైవర్షన్ గేమ్‌లు తప్ప చేసిందేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో రూ.4వేల కోట్ల ప్రాజెక్టులిచ్చారన్నారు. 'బడేభారు.. చోటేభారు బంధం, బీజేపీ-కాంగ్రెస్ బంధం ఎంత అద్భుతమైనదంటే.. పొంగులేటి ఇంటి మీద ఈడీ రైడ్ అయ్యి సంవత్సరమైనా పొంగులేటి మాట్లాడడు, అటు ఈడీ మాట్లాడడు. పొంగులేటి ఇంటికి నోట్ల కట్టలు అని రాసిన మీడియా వాళ్లు ఎవరూ అడగరే? ఈ నోట్ల కట్టలు ఎక్కడికి పోతున్నాయో మాకు తెలుసు అని అన్నారు. సివిల్ సప్లయిస్ కుంభకోణం, ఈస్టిండియా కంపెనీ అన్న కంపెనీకే కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో సగం, మిగతా సగం పొంగులేటికి ఇచ్చారని తెలిపారు. తన సీటుకు ఎవరు ఎసరు పెడతారో అని చెప్పి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ ఫోన్లు ట్యాప్ చేయటం లేదని నీ మనవడి మీద ఒట్టేసి చెబుతావా? రాష్ట్రంలో వేలాది ఫోన్లు ట్యాప్ చేస్తున్నమాట నిజం కాదా అని ప్రశ్నించారు.


420 హామీలు ఏమైనాయి?

20 హామీలు ఏమైనాయి అని నిలదీయాలని తమ కార్యకర్తలనుద్దేశించి కేటీఆర్ అన్నారు. "బాబు గారి కోసం బనకచర్ల ప్రాజెక్టు గ్యారెంటీ, రాహుల్‌గాంధీకి నెలనెలా నోట్ల కట్టలు గ్యారెంటీ, బావమరిది కోసం రూ.1137 కోట్ల అమృత్ కాంట్రాక్టు గ్యారెంటీ, ప్రశ్నిస్తే గొంతునొక్కడాలు గ్యారెంటీ, నెలకు నాలుగుసార్లు ఢిల్లీ, మోడీ కాళ్లు పట్టుకోవడం గ్యారెంటీ ఇవి తప్ప అసలు గ్యారెంటీలు ఎటుపోయినవని అడుగుతున్నా.." అని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ పేరిట నువ్వు ఆడుతున్న నాటకాన్ని బీసీలు చూస్తూ ఉన్నారని అన్నారు. అంతకుముందు జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఇప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్‌కు వంద సీట్లు వస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజరుకుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, చంద్రావతి, కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, నాయకులు ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, బెల్లం వేణు, ఉమా, బమ్మెర రామ్మూర్తి తదితరులు పాల్గన్నారు.

## 'సూపర్ అర్జెంట్ క్యాటగిరీ'లో కాలేయమార్పిడి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: దేశంలోనే 'సూపర్ అర్జెంట్ క్యాటగిరీ'లో తొలి కాలేయమార్పిడి శస్త్రచికిత్స చేసిన ప్రభుత్వాస్పత్రిగా ఉస్మానియా జనరల్ హాస్పిటల్ రికార్డు నెలకొల్పింది. ప్రాణాపాయస్థితికి చేరుకున్న వారిని బతికించేందుకు అమెరికా, బ్రిటన్ దేశాలతో పాటు యూరోప్ లాంటి చోట్ల ఈ క్యాటగిరీ కింద ప్రాధాన్యతా క్రమంలో అవయవమార్పిడి శస్త్రచికిత్సలు చేస్తుంటారు. మన దేశంలోనూ, మన రాష్ట్రంలోనూ జీవన్‌దాన్‌లో ఈ క్యాటగిరీ అమల్లో ఉంది. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వాస్పత్రుల్లో ఈ క్యాటగిరీ కింద దేశవ్యాప్తంగా ప్రభుత్వాస్పత్రుల్లో అవయవమార్పిడి శస్త్రచికిత్స జరగలేదు. తొలిసారిగా హైదరాబాద్‌లోని ఉస్మానియా ప్రభుత్వాస్పత్రి బ్లెస్సీ గౌడ్ (17) అనే యువతికి కాలేయ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతం చేసింది. దీంతో 48 గంటల్లో కాలేయ మార్పిడి చేయకుంటే ప్రాణాలు కోల్పేయే స్థితికి చేరిన ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జి అయింది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఫిలింనగర్‌లో నివసిస్తున్న బ్లెస్సీ గౌడ్ మే నెలలో జ్వరం బారిన పడింది. ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స కోసం చేరిన ఆమె ఐదు రోజుల తర్వాత కోమాలోకి వెళ్లింది. ప్రాణాపాయ స్థితిలో మే 12న ఆమె కుటుంబ సభ్యులు బ్లెస్సీని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించారు. పరీక్షల అనంతరం ఆమె కాలేయం పూర్తిగా పాడైనట్టు గుర్తించిన వైద్యులు 48



గంటల్లో కాలేయమార్పిడి చేయకుంటే చనిపోతుందని తేల్చారు. కాలేయదానం చేసేందుకు బ్లెస్సీ తల్లి, ఆమె కుటుంబ సభ్యులు ముందుకొచ్చినప్పటికీ వారి కాలేయం బ్లెస్సీకి మార్పిడి చేసేందుకు సరిపోలడం లేదని వైద్యులు నిర్ధారించారు. కాలేయదాత కోసం జీవన్‌దాన్ సూపర్ అర్జెంట్ క్యాటగిరీలో బ్లెస్సీ పేరును నమోదు చేశారు. అదే సమయంలో ప్రయివేటు ఆస్పత్రిలో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి బ్లడ్ గ్రూప్, బ్లెస్సీ బ్లడ్ గ్రూప్‌తో సరిపోలడంతో ఆ కాలేయాన్ని జీవన్‌దాన్ అందజేసింది. దీంతో మే 14న ఆస్పత్రి సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగం హెచ్‌వోడీ మధుసూదన్ నేతృత్వంలోని వైద్యుల బృందం ఆమెకు కాలేయమార్పిడి శస్త్రచికిత్సను విజయవంతం చేసింది. రెండు వారాల తర్వాత బ్లెస్సీని హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం ఆమె పూర్తిగా కోలుకుని, ఫస్ట్ ఇయర్ బీటెక్ ఎగ్జామ్స్‌కు హాజరవుతున్నది. ఈ సందర్భంగా బ్లెస్సీ, ఆమె తల్లి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి దామోదర రాజనర్సింహ అభినందనలు

కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేసిన సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం హెచ్‌వోడీ మధుసూధన్ తదితర డాక్టర్లను వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు. బ్లెస్సీని సంపూర్ణ ఆరోగ్యవంతురాలిగా మార్చి, పునర్జన్మ ప్రసాదించారని ప్రశంసించారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రులతో సమానంగా ప్రభుత్వాస్పత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్నామనీ, ఈ సేవలను వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. జీవన్‌దాన్‌ను బలపర్చి, ఆపదలో ఉన్న పేద ప్రజలకు అవయవాలు అందేలా చర్యలు తీసుకున్నామని మంత్రి గుర్తు చేశారు.

సీఎంకు, మంత్రికి కృతజ్ఞతలు : డాక్టర్ మధుసూదన్

ఉచిత కాలేయమార్పిడి చేసేందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు డాక్టర్ మధుసూదన్ కృతజ్ఞతలు తెలిపారు. బ్లెస్సీ గౌడ్ పూర్తిగా కోలుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉస్మానియా వైద్యులతో పాటు, జీవన్ దాన్ వేగంగా స్పందించిందని తెలిపారు.

## మహిళలను కోటీశ్వరులను చేస్తాం: మంత్రి సీతక్క

భూపాలపల్లి :అమృత్ తెలంగాణ: మహిళలు లేకుంటే సమాజమే లేదని, రాష్ట్రం లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ఫ్ అధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ%ౌ% కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళల ఆర్థికా భివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మహిళలు సరికొత్త ఆలోచనలతో నూతన వ్యాపారాలు చేపట్టి అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలు తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవాలని ఆ ఆలోచనలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలకు పొదుపు సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను



అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరు మహిళా సంఘాలలో సభ్యులుగా ఉండాలని తెలిపారు. మహిళలు లేకుంటే సమాజం లేదని, ఆనాటి తరం ఉక్కు మహిళా ఇందిరమ్మ పాకిస్థాన్ ను గజ గజ వణికించిందని స్పష్టం తెలిపారు.

## వచ్చే రెండ్రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో వచ్చే రెండ్రోజులు భారీ వర్షాలు పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న హెచ్చరించారు. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. ఆ జాబితాలో సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలున్నాయని తెలిపారు. తెలంగాణ మీదుగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ మీదుగా బలమైన ఉపరిత గాలులు (గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో) వీచే సూచనలున్నాయని తెలిపారు. మిగతా జిల్లాల్లోనూ పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే సూచనలు బలంగా ఉన్నాయని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో వచ్చే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుందనీ, సాయంత్రం, రాత్రి సమ యాల్లో పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్‌ను వర్షం ముంచెత్తింది. నగరవ్యాప్తంగా విస్తారంగా వాన పడింది. గ్రేటర్‌లో 160కిపైగా ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. అందులో 54 ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 75 చోట్ల భారీ వర్షపాతం నమోదైతే అందులో 54 జీహెచ్ఎంసీ పరిధిలోనే ఉన్నాయంటేనే వర్ష తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. శుక్రవారం రాత్రి పది గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తంగా 509 ప్రాంతాల్లో వర్షం కురిసింది. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంలో అత్యధికంగా 12.7 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయింది.

# జిల్లాలో మహిళల సమగ్ర అభివృద్ధికి మహిళా సంఘాలు ప్రధానమైన వేదికగా మారాయని స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : శుక్రవారం సాయంత్రం పట్టణంలోని పెన్షనర్ల భవనంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అతిథులను మహిళా సంఘాల సభ్యులు పూల మొక్కలు అందిస్తూ ఆత్మీయంగా స్వాగతించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో 12,043 మహిళా సంఘాలు పనిచేస్తున్నాయని, వీటిలో 1,39,361 మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. నిర్మల్ నియోజకవర్గంలోని 7 మండలాల్లో 4,986 మహిళా సంఘాల ద్వారా 57,908 మంది సభ్యులు ఆర్థిక, సామాజిక అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్నారని వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 816 సంఘాలకు రూ.74.40 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలోని 282 సంఘాలకు రూ.27.86 కోట్ల రుణాలు ఇచ్చినట్లు చెప్పారు.

అంతేగాక, గత సంవత్సరానికి సంబంధించి 29,676 మహిళా సంఘాలకు రూ.34.28 కోట్ల వడ్డీ లేని రుణాలు అందించినట్లు తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు, కుట్టు మిషన్ల ద్వారా యూనిఫామ్ తయారీ వంటి కార్యక్రమాల్లో మహిళా సంఘాలు చురుగ్గా పాల్గొంటున్నాయని తెలిపారు. మహిళా సంఘాల కోసం రెండు సోలార్ ప్లాంట్లకు మంజూరైన రూ.3 కోట్ల నిధుల వివరాలు వెల్లడించారు. అనంతరం 24 మంది లబ్ధిదారులకు రూ.16.97 లక్షల విలువైన చెక్కులను, మరో 10 లక్షల విలువైన ప్రమాద భీమా చెక్కును శాసనసభ్యులు, అధికారుల చేతుల మీదుగా అందజేశారు. ఉత్తమ ప్రగతిని సాధించిన మహిళా సంఘాల సభ్యులకు శాలువాలతో సన్మానం చేశారు. మహిళా సభ్యులు తమ అభివృద్ధి పయనాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందాలు మహిళా సాధికారతపై ప్రదర్శనలు ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ కృష్ణకుమార్, ఇన్‌చార్జి డీఆర్డీఓ శ్రీనివాస్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, అధికారులు, సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.





మల్లాపూర్ అమృత్ తెలంగాణ జూలై 18 మండల కేంద్రంలోని KMR గార్డెన్స్ లో కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ చొరవతో మంజూరైన మల్లాపూర్ మండల కేంద్రనికి చెందిన 225 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ని కోరుట్లఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేసినారు నా నియోజక వర్గంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు ఇప్పిస్తానని తెలపడం జరిగింది.

వాటర్ ప్లాంట్ ప్రారంభించినా ఎమ్మెల్యే

మండల కేంద్రంలోని జూనియర్ కాలేజ్ మరియు మోడల్ స్కూల్ లో బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి నిధులు 4,00,000/- నాలుగు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన రెండు వాటర్ ప్లాంట్ లను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.ప్రారంభిం చడం జరిగింది. పిల్లలకు తాగు నీటి సమస్యను తీర్చినందుకు విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు

# బాసర అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు.



బాసర పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి బాసర ఐఐఐటీ వసతి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలను అందజేశారు. అనంతరం జిల్లా అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై మంత్రి అధికారులతో చర్చించారు.



బాసర ఆలయంలో మంత్రి శ్రీధర్ బాబు

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ :రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శుక్రవారం ఉదయం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి సన్నిధికి వచ్చిన మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు వేద మంత్రోచ్చారణలనడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం అర్చకులు మంత్రికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే మహంకాళి, దత్తాత్రేయ స్వామిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం వసతి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రికి నిర్మల్ పెయింటింగ్స్ చిత్రపటం బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తోందని, బాసర నూతన ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మాస్టర్ ప్లాన్ అమలుపై ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రితో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతకుముందు ఐఐఐటి వసతి గృహంలో మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ పాఠక్, ఈవో సుదర్శన్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదివాసుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎంపీ నగేష్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సత్నాల. జైనథ్ బేల మండలాల్లో ప్రధానమంత్రి జన్ మన్ నిధుల నుంచి మల్టీపర్పస్ సెక్టార్లకు వారు భూమి పూజ చేశారు. పివిటిజీలు కొలం ఆదివాసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రధానమంత్రి జన్ మన్ పథకంపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. పివిటిజీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ స్థానిక కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నందుకు కొంత ఇబ్బందిగా మారిందన్నారు. ప్రధానమంత్రి సడక్ యోజన కింద పివిటిజి గ్రామాలకు 66 కోట్లతో రూపాయలతో 23 రోడ్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఆదివాసుల్లో వెనుకబడిన కొలం, తోటి కులస్తుల సర్వ ముఖాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు... కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు బిజెపి నాయకులు సుభాష్ మహేష్ రాము మహేందర్ అశోక్ విజయ్ సన్నీ కరుణాకర్ రెడ్డి. రత్నాకర్ రెడ్డి. ముకుందరావు రమేష్ దేవన్న తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ వేడుకలు



సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు

నిర్మల్ జిల్లా తనూర్ జులై 18 అమృత్ తెలంగాణ తనూర్ మండల కేంద్రంలోనీ వాగ్దేవి విద్యానికేతన్ పాఠశాలలో చాలా ఘనంగా బోనాల పండుగ జరుపుకొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ లు మాట్లడుతూ బోనాలు పండుగ తెలంగాణా రాష్ట్రంలో అషాడ మాసంలో జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అన్ని తెలిపారు .ఇది మహాకాళి అమ్మవారికి భక్తితో చేసే నైవేద్యం సమర్పించారు. ఈ పండుగను హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో, అలాగే తెలంగాణ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ఘనంగా జరుపుకుంటారు అని ఆయన అన్నారు. బోనాలు పండుగ సందర్భంగా, భక్తులు తమ ఇళ్ళలో తయారు చేసిన బోనాలను (అన్నం, బెల్లం, పెరుగుతో కలిపి చేసిన నైవేద్యం) తలపై పెట్టుకొని ఊరేగింపుగా దేవాలయాలకు తీసుకెళ్లి అమ్మవారికి సమర్పిస్తారు. అలాగే, బోనాలతో పాటు, మహిళలు ఒడి బియ్యం, కుంకుమ, పసుపు, గాజులు, పూలు, పండ్లు, ఇతర కానుకలను కూడా అమ్మవారికి సమర్పిస్తారు .

ఈసందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు చేసి నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అరవింద్ రెడ్డి కరస్పాండెంట్ అవినాష్ ప్రిన్సిపాల్ ఉషాకిరణ్ మై, క్యాంపస్ ఇంఛార్జి లస్మన్న ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో జీవితంపై విరక్తి చెంది యువకుడి మృతి

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జులై 18 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుస్లి, గ్రామంలో ఉరి వేసుకొని ఆత్మహత్య పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పులి భూమేష్, 42 సారంగాపూర్ మండలం ఆలూరు గ్రామానికి చెందిన మృతుడు మూడు సంవత్సరాల క్రితం కూలి పని కోసం కుస్లీ గ్రామానికి వచ్చినాడు కుస్లీలో కూలీ పని చేస్తూ వచ్చిన డబ్బులతో కుటుంబ సభ్యులకు డబ్బులు ఇవ్వకుండా ప్రతిరోజు మద్యం తాగేవాడు గురువారం రాత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి పడుకున్నాడు కానీ ఉదయం మృతుడు భార్య రజిత ఉదయం నిద్రలేచేసరికి తన భర్త ఇంటి ముందుగల రేకుల షెడ్డులో ఉరి వేసుకుని మృతి చెందడం తో నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లో భార్య రజిత దరఖాస్తు ఇవ్వగా ఎస్ఐ పి గణేష్, కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

# ఘనంగా జమీఅత్ ఉల్ ఉలేమా హింద్ సభ్యత్వం నమోదు..పాల్గొన్న మత పెద్దలు..





సభ్యత్వ నమోదులో పాల్గొన్న ముస్లిం సోదరులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జులై 18 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలం నుంచి జామ మస్జిద్ లో జమీఅత్ ఉల్ ఉలేమా హింద్ సభ్యత్వ నమోదు ఘనంగా జరిగింది తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు హాఫిజ్ పీర్ షబ్బీర్ అహ్మద్ పీర్ ఖలీఫ్ అహ్మద్ సాబీర్ ఆదేశాలతో నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తీ అబ్దుల్ ఘనీ జనరల్ సెక్రటరీ ఖాస్మి ముఫ్తీ ఇలియాస్ అహ్మద్ ఖాస్మి సూచనలతో సయ్యద్ కలీం సామాజిక కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 107 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆర్గనైజేషన్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

దేశ స్వాతంత్ర పోరాటంలో జమీఅత్ ఉలేమా హింద్ పాల్గొందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ జి జామ మస్జిద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ ( సికిందర్) జమీల్ షా మస్జిద్ ఇమామ్ షాదుల్లా షకూర్ సలావుద్దీన్ మోయిన్ ముష్తాఖ్ అబ్దుల్ ఖయ్యూం మహబూబ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి. తపస్ ఆదిలాబాద్ జిల్లా శాఖ



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జులై 18 తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ ఆధ్వర్యంలో 2025 26 సంవత్సరానికి ఆదిలాబాద్ అర్బన్ మరియు రూరల్ అదేవిధంగా ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో పర్యటిస్తూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులచే సమస్యల పట్ల చర్చిస్తూ అనంతరం సమస్యల సాధన కోసం జిల్లా విద్యాధికారి DEO ద్వారా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. డిమాండ్స్ ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలి. బదిలీలు పదోన్నతులు చేపట్టాలని,పెండింగ్లో ఉన్న డిఏలు ప్రకటించాలని, పిఆర్సిని పూర్తిస్థాయిలో అమలుపరచాలని ,నూతన జాతీయ విద్యా విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు పరచాలని , మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు చెల్లించాలని, స్కావెంజర్స్ జీతభత్యాలు వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయుల సర్దుబాట్లలో జరిగిన అవకతవకలను సవరించాలని మరియు పారదర్శకత పాటించాలి అని,317 బాధితులకు న్యాయం చేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సునీల్ చవాన్, గోపికృష్ణ, జిల్లా మండల బాధ్యులు దత్తముండే, తొగిరి ప్రకాష్ ఉదారి ,కేశవ్, దొంతులు విలాస్, రవి, రాజేశ్వర్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చండి

తిమ్మాజిపేట అమృత్ తెలంగాణ: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై కొంతకాలంగా ఏర్పడిన గుంతలను పూడ్చకపోవడంతో ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శుక్రవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మురుగు నీటిలో కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే సంబంధిత అధికారులకు కనపడడం లేదా అని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్, అంతటి కాశన్న, నాయకులు వెంకటేష్, సుభాష్, కురుమయ్య, మల్లికార్జున్, తదితరులు వున్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

మద్దూరు :అమృత్ తెలంగాణ: గ్రామీణ ప్రాంత ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని డిటిఎఫ్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర భాను కోరారు. శుక్రవారం మండలంలోని రెబర్తి పాఠశాలలో డిటిఎఫ్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గ్రామీణ ప్రాంతంలోని విద్యా వ్యవస్థ పట్ల సరియైన ఆదరణ లేక నిరాదరణకు గురైతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలోనూ విద్యార్థిని విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. వారికి వెంటనే ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పించి ప్రభుత్వ విద్యను మెరుగుపరచవలసినటువంటి బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు సరైన స్పందన లేకపోవడం అనేది విడ్డూరంగా ఉందని, ఉపాధ్యాయులకు రావలసినటువంటి డి ఏ లను విడుదల మరియు పిఆర్సి నివేదికను తెప్పించుకోవాల్సిందిగా అదేవిధంగా హెల్త్ కార్డులను ఉపాధ్యాయుల కాంట్రిబ్యూషన్ తో విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వర్క్ అడ్జస్ట్మెంట్ లో భాగంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి పాఠశాలలో ఉపాధ్యాయులను డిస్టర్బ్ చేయకుండా వారినీ అదేవిధంగా కొనసాగించాలని ఇదే సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో అనేకమంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి చేరిన సందర్భంగా వారిని కదిలించకపోవడం మంచిదని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సింలు ప్రధాన కార్యదర్శి మల్లేశం, కార్యవర్గ సభ్యులు సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆస్పత్రిలో లిఫ్ట్ రిపేర్.. రోగుల అవస్థలు

అచ్చంపేట : అమృత్ తెలంగాణ: పట్టణంలో ప్రభుత్వం నిర్మించిన ప్రాంతీయ ఆస్పత్రిలో లిఫ్ట్ రిపేర్ అయింది. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి రెండో అంతస్తు మూడో అంతస్తు లోకి వెళ్లడానికి ప్రధానంగా బాలింతలు గర్భవతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జూన్ నెలలో 45 డెలివరీలు చేశారు. బాలింతలు రెండు అంతస్తులు ఉంటున్నారు. చిన్నపిల్లలు పరీక్షించే గది (వార్డు) గ్రౌండ్ ఫ్లోర్ లో ఉంది. దీంతో శిశువులకు వైద్యం పరీక్షలు చేయడానికి కుటుంబ సభ్యులు, బాలింతలు ఇబ్బందులు పడుతూ మెట్ల ద్వారా గ్రౌండ్ ఫ్లోర్ లోకి వస్తున్నారు. పట్టించుకోవలసిన అధికారులు రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆస్పత్రికి వచ్చిన రోగులు ఆరోపిస్తున్నారు. ఆస్పత్రికి ప్రతిరోజు వందల సంఖ్యలో రోగులు వస్తుంటారు. ఆస్పత్రిలో సౌకర్యాలు లేకపోవడం వల్ల రోగులు అవస్థలు పడుతున్నారు. రోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే లిప్టు మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



# పేద ప్రజలకు అండ బీఆర్ఎస్ జెండా

మద్దూరు : అమృత్ తెలంగాణ: పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉండేది బిఆర్ఎస్ జెండా మాత్రమేనని మద్దూరు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని గాగిల్లాపూర్, వంగపల్లి, గ్రామాలలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో నాటి నుండి నేటి వరకు పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండేది ఒక బిఆర్ఎస్ జెండా మాత్రమేనని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో భారతదేశంలో మొదటి స్థానంలో మాజీ సీఎం కేసీఆర్ నిలిపారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, మాజీ సర్పంచులు బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, గంగి భాగ్యలక్ష్మి శ్రీనివాస్,పిఏసిఎస్ డైరెక్టర్ మేక మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు చెవిటి మహేష్, సారయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

కట్టంగూర్ : అమృత్ తెలంగాణ: కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని డిఈఓ బొల్లారం బిక్షపతి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గుణాత్మక విద్య అమలు, విద్యార్థుల స్థాయిని అడిగి తెలుసుకున్నారు.పదోతరగతి విద్యార్థులు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని చెప్పారు.వంటగదిని పరిశీలించి విద్యార్థులకు వడ్డించే ఆహారం వివరాలను సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు.

అంతకుముందు కలిమెరా లోని ప్రాథమిక పాఠశాలని సందర్శించారు. ఆయన వెంట మండల విద్యాధికారి అంబటి అంజయ్య కేజీబీవీ ఎస్ఓ నీలాంబరి, కలిమెర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్రా సరళ, ఉపాధ్యాయులు ఉన్నారు.



# జిఎంపిఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..

భువనగిరి :అమృత్ తెలంగాణ: ఈనెల 22 , 23 తేదీలలో రాయగిరిలోని లింగ బసవ గార్డెన్లో నిర్వహించే జి.ఎం.పి.ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా 3 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ కోరారు. శుక్రవారం భువనగిరి మండలంలోని రాయగిరి, వీరవెల్లి , చీమల కొండూరు ముస్తాల పల్లి గ్రామాలలో పోస్టర్ ను ఆవిష్కరించి, మాట్లాడారు. గొర్రెల మేకల పెంపొందారుల సమస్యల కోసం కృషి చేస్తున్న ఏకైక సంఘం జిఎంపిఎస్ అన్నారు. జిఎంపిఎస్ ఆధ్వర్యంలోనే గొర్రెల మేకల పెంపందారులకు ఎక్స్గ్రేషియా, ఇన్సూరెన్స్ పథకాలను తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు ఎక్స్గ్రేషియా, గొర్రెలకు బీమా పథకాలను అమలు చేయడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు దేవునూని బాలయ్య, పాక జహంగీర్, జిఎంపిఎస్ మండల సహాయ కార్యదర్శి వడ్డే జమదగ్ని, రాయగిరి సొసైటీ అధ్యక్షులు రాజలింగం, యాదవ సంఘం అధ్యక్షులు రాజు , ఉపాధ్యక్షులు యాదగిరి, అవిశెట్టి రాయగిరి, చిన్న మల్లయ్య, ఐలయ్య, శ్రీశైలం, మల్లేష్ , జహంగీర్ యాదగిరి నరసింహ, పాండు రమేష్ , శ్రీశైలం, వీరవేల్లి బీరప్ప సంఘం సొసైటీ అధ్యక్షులు దయ్యాల మహేష్, ఉపాధ్యక్షులు రేగు మహేష్, ప్రధాన కార్యదర్శి తోటకూర అశోక్, డైరెక్టర్ మోటే ఉప్పలయ్య, చీమల కొండూరు సొసైటీ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు వడ్డె రమేష్, పాండు, నరేష్, బీజాని లక్ష్మయ్య, నరేష్, రావుల మల్లేష్, ఆంజనేయులు, నరసింహ, బీరయ్య, మంగ బుచ్చయ్య మంగ నరసయ్య మదారు రవి, బిక్షపతి, శేఖర్, రేగు ముత్తయ్య, రేగు శ్రీశైలం, తోటకూరి రవీందర్, రేగు నవీన్, చిన్నం చంద్రయ్య, చిన్నం బీరు మల్లయ్య, మోట్ మైసయ్య, శంకరయ్య లు పాల్గొన్నారు.



# ఆశాడంలో గోరంటాకు పెట్టుకోవడం సాంప్రదాయం

పెద్దవూర :అమృత్ తెలంగాణ: ఆశాడమాసంలో మహిళలు, గొరంటాకు పెట్టుకోవడం మన సంస్కృతి సంప్రదాయమని మండల విద్యాశాఖాధికారి తరిరాము అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన గోరింటాకు పండగలో పాల్గొని మాట్లాడారు. ఆషాడ మాసం వచ్చిందంటే చాలు ఏ ఇంట్లో చూసినా గోరింటాకును సంప్రదాయ పద్దతిలో పెట్టుకుంటారని అన్నారు. సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల్లో భాగంగా పాఠశాలలోని విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్దినులు చేతులు, కాళ్లకు గోరింటాకు పెట్టు కోవడం ఇది సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఆషాడ మాసంలో గోరింటాకును నూరి, చేతులకు పెట్టుకుంటే, శరీరానికి కూడా ఎంతో మంచిదని, గోరింటలో ఎన్నో ఔషధ గుణాలు దాగి ఉన్నాయని తెలిపారు. గ్రీష్మంలో మన శరీరంలో వేడి ఎక్కువగా ఉండి,బయటి వాతావరణం చల్లగా ఉంటుందని దీంతో బాడీ టెంపరేచర్ తగ్గి, జ్వరాలు, అనారోగ్య సమస్యలు, వస్తూ ఉంటాయని అన్నారు. గోరింటాకు లోని ప్రత్యేక గుణం వల్ల, శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని అందుకే ఆషాడంలో గోరింటాకు అరచేతిలో, పాదాలకు గోరింటాకు తప్పక పెట్టుకోవాలని అన్నారు ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మిప్రభ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణ, బ్యాలా, నరేందర్, చంద్రమౌళి, మహేష్, సీఆర్పీ పరమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ లోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో మహారాష్ట్ర బ్యాంకు ఉద్యోగి స్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్కులు, బ్యాగులు, పేన్నుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు బుక్స్, పెన్నులను, బ్యాగులను అందజేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బిజెపి నాయకులు అశోక్ రెడ్డి సాయి ముకుంద మాల సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజాశాంతికి భంగం కలిగించేలా, వివాదాలు సృష్టించేలా సోషల్ మీడియా పోస్టులు పెట్టిన వ్యక్తి పై కేసు నమోదు - టూ టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు.

ఇరు వర్గాలను మధ్య గొడవలకు దారి తీసేలా సోషల్ మీడియా పోస్టులు.
నిందితునికి పై కేసు నమోదు, సెల్ ఫోన్ స్వాధీనం
గ్రూపుల మధ్య, కులాల మధ్య, మతాల మధ్య, వర్గాల మధ్య
చిచ్చుపెట్టే వారి పై ప్రత్యేక నిఘా, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు
విద్వేషాలు రెచ్చగొట్టేలా, అసత్యాలు ప్రచారం చేసేలా ఉండే
సోషల్ మీడియాపై వాట్సాప్ గ్రూపులపై జిల్లా పోలీసుల దృష్టి
వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు జాగ్రత్తలు పాటించాలి.
విద్వేషాలు రెచ్చగొట్టి వాట్సప్ నందు ఇతరులకు పంపే వారిపై,
మరియు వాట్సప్ గ్రూపు అడ్మిన్ లపై చట్ట ప్రకారం చర్యలు తప్పవు.
.నిందితుడు పద్మావార్ రాకేష్ పై కేసు నమోదు, సెల్ఫోన్ స్వాధీనం, సెల్ఫోన్లో రెచ్చగొట్టేలా పోస్టులు లభ్యం.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ : ఇరు వర్గాల మధ్య, గ్రూపుల మధ్య రెచ్చగొట్టేలా శాంతిభద్రతల సమస్యలను తీసుకువచ్చేలా సోషల్ మీడియా నందు వాట్సాప్ ల నందు పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర రావు తెలియజేశారు. ఆదిలాబాద్ పట్టణంలోని నిందితుడు పద్మావార్ రాకేష్ పట్టణంలో శాంతిభద్రతల సమస్యలను తీసుకువచ్చేలా ఇది వర్గాల విద్వేషాలు రెచ్చగొట్టేలా అసత్యాన్ని ప్రచారం చేస్తూ పోస్టులను పెట్టిన నేపథ్యంలో ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు తెలిపారు. నిందితుని ఫోన్ స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేయగా అతని మొబైల్ ఫోన్లో ఇరు వర్గాల మధ్య రెచ్చగొట్టేలా పోస్టులు లభ్యమైనట్లు తెలిపారు. ప్రజల అశాంతికి, భద్రతకు భంగం కలిగించేలా శాంతిభద్రతల సమస్యలు తీసుకువచ్చేలా ఉన్న వారి పట్ల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సోషల్ మీడియా నందు అసత్యాల ప్రచారం, విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులను తయారు చేసి వాటిని సోషల్ మీడియా నందు వాట్సాప్ గ్రూపుల నందు పోస్ట్ చేసిన వారిపై మరియు వాట్సాప్ గ్రూపు యజమానులపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. గ్రూపుల మధ్య, మతాల మధ్య, కులాల మధ్య, వర్గాల మధ్య రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని ఎల్లవేళలా గమనిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు లను నిర్వహించే వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు.




## - తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠము, హైద్రాబాద్- దూర విధానంలో SSC ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) కోర్సు 2025-26 విద్యా సంవత్సరము Admission Drive - అడ్మిషన్ పక్రియ- నమోదు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నియత పద్ధతిలో ఆర్థిక, సామాజిక కారణాలతో చదువు కొనసాగించలేక కొంత కాలం చదువుకొని బడి మానివేసిన వారికీ, ఉపాది కోసం ఏదో పని చేస్తూ తీరిక వేళల్లో చదువుకోవాలనుకునే వారికి ప్రత్యేకించి అట్టడుగు వర్గాల మహిళలకు, చిన్న చిన్న ఉద్యోగస్తులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వము, తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) పదవ తరగతి ఇంటర్మీడియట్ కోర్సులను అందిస్తోంది.

జిల్లా పరిధిలో 14సం: నిండి వివిధ కారణాలతో 10వ తరగతి విద్యకు దూరమైన, బడి మధ్యలో మానివేసిన వారు. 10 తరగతి అనుఉత్తీర్ణులైన వారిని, 15 సం? నిండి వివిధ కారణలతో జూనియర్ కళాశాల విద్యకు దూరమైనవారు, 10 తరగతి ఉత్తీర్ణులైన యువతి, యువకులందరు ఓపెన్ స్కూల్ పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ అడ్మిషన్ పొంది చదువుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది.

ఓపెన్ స్కూలు ఎస్.ఎస్.సి. మరియు ఇంటర్మీడీయట్ (టి.ఓ.ఎస్.ఎస్)




కోర్సులలో 2025–26 విద్యా సంవత్సరములో Admission Drive పక్రియను చేపట్టిన నేపథ్యంలో తేది: 31.07.2025 వరకు నిర్ణీత ఫీజు మరియు 28.08.2025 వరకు అపరాధ రుసుముతో www.Telanganaopen school.org వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకొని అడ్మిషన్ పొందుటకు ప్రభుత్వం సువర్ణవకాశం కల్పించింది.

కావున పాఠశాల విద్యకు,కళాశాల విద్యకు దూరమైన వారు, చదవాలనే కోరిక తపన కలిగిన యువతి. యువకులు , కార్యాలయంలో పనిచేయు ఉద్యోగస్తులు వారి చదువును కొనసాగించుటకు మంచి అవకాశంగా ఉందని తేలియజేయనైనది.

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి ప్రవేశాలు ప్రారంభం ఎస్ ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ కోర్సులు 2025%–2026

అర్హత

అవసరమైన పత్రాలు

ఎస్ ఎస్ సి (10వ తరగతి)

ఇటీవల తీసిన పాస్పోర్ట్ సైజు ఫోటో

కనీస వయస్సు: 14ం సంవత్సరాలు

ఆధార్ కార్డు

చదవడం మరియు రాయడం రావాలి

SSC పాస్ సర్టిఫికెట్ (Intermediate కొరకు)

# ఆదిలాబాద్ జిమ్ లో డ్రగ్స్ స్టెరాయిడ్స్ కలకలం..

## 20 ఎంఎల్ డ్రగ్, 36 స్టెరాయిడ్స్ టాబ్లెట్స్, మూడు డ్రగ్ ఇంజక్షన్లు స్వాధీనం
## లయన్ ఫిట్నెస్ జిమ్ సీజ్
## మున్సిపాలిటీ ట్రేడ్ లైసెన్స్ రద్దు

ఆదిలాబాద్ టౌన్ అమృత్ తెలంగాణ: పట్టణంలోని నడిబొడ్డున వినాయక చౌక్ లో ఉన్న లయన్ జిమ్ లో డ్రగ్స్, స్టెరాయిడ్స్ లభ్యం కలకలం రేపింది. జిమ్ నిర్వాహకుడు నిందితుడు షేక్ ఆదిల్ చట్ట వ్యతిరేకంగా డ్రగ్సును తీసుకుంటూ, స్టెరాయిడ్స్ ను జిమ్ము వచ్చే వారికి అందజేస్తున్నానే అభియోగంతో గురువారం 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం పోలీసులు దాడి చేశారు. సంఘటన స్థలంలో 20 ఎంఎల్ ఏఎంపి ఇంజక్షన్ బాటిల్, మూడు ఇంజక్షన్లు, 36 స్టెరాయిడ్స్ టాబ్లెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. సర్జరీకి వాడే డ్రగ్ 3 ఇంజెక్షన్లు లభ్యం, స్టెరాయిడ్ టాబ్లెట్లను జిమ్ కు వచ్చే వారికి అందజేసి వారి అనారోగ్యాల బారిన పడే విధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు అతనిపై ఆదిలాబాద్ ఒకటో ఒకటైన పోలీస్ స్టేషన్లో 334/25 అండర్ సెక్షన్ 125బీఎన్ఎస్ 27 (B)(ii) డిసిఏ యాక్ట్ తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. చట్ట



వ్యతిరేకంగా వ్యాపారస్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఎడల వారి ట్రేడ్ లైసెన్స్ ను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సంఘటనలో ఆర్డిఓ జిమ్ సీజ్ చేయడం కోసం సిఫార్సు చేయగా ఆర్డీవో అనుమతితో రెవెన్యూ మున్సిపాలిటీ పోలీస్ అధికారుల సమక్షంలో లయన్ జిమ్మును సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిమ్ నిర్వాహకులు ఇచ్చే ఎలాంటి టాబ్లెట్లను ఇంజక్షన్లను వాడకుండా పూర్తి అవగాహనతో ఉండాలని సూచించారు. వ్యాపారాలలో అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లో ఆపరేషన్ జ్వాల ప్రారంభించిన ఎస్పీ

ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: విద్యార్థినిలకు స్వీయ రక్షణ ఎంతగానో ముఖ్యమైనదని ఆపద సమయంలో ఆదుకునేలా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని దానికి మొదలే స్వీయ రక్షణ ముఖ్యంగా ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని పాఠశాలల మహిళా విద్యార్థినిలకు ప్రత్యేకంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆపరేషన్ జ్వాలా పేరుతో కరాటే శిక్షణ తరగతులన ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ బాలికల కళాశాల, పాఠశాలలో జిల్లాలో మొట్టమొదటిసారిగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆపరేషన్ జ్వాల పేరుతో శిక్షణ తరగతులకు శ్రీకారం చుట్టారు. కరాటే శిక్షణ తరగతులను ప్రత్యేకంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు, పలు ప్రభుత్వ, ప్రైవేటు కరాటే అధ్యాపకుల సహకారంతో శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం సమయంలో ఒక గంట సమయం మహిళా విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు ఉండనున్నట్లు, దీనికి సహకరించిన జిల్లా విద్యాశాఖ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆపద సమయంలో ఆదుకునేందుకే జ్వాల జ్వాలా ముఖ్య ఉద్దేశం విద్యార్థులలో చిన్నతనం నుండి ఆత్మస్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా జిల్లా పోలీస్ యంత్రాంగం తమ వంతు ప్రయత్నాన్ని మొదలుపెట్టిందని, దీని ద్వారా మహిళా విద్యార్థుల్లో చిన్నారులలో ఆపద సమయంలో స్వీయ రక్షణతో తమను తాము కాపాడుకునే ధైర్యాన్ని కలిగి ఉంటారని తెలిపారు. మహిళలు విద్యార్థులు ఎలాంటి ఆపద సమయంలోనైనా ఇలాంటి శిక్షణ కార్యక్రమాల వల్ల నేర్చుకున్న పద్ధతులను ఉపయోగించి తమను తాము కాపాడుకోగలుగుతారని, విద్యార్థుల ధైర్య సాహసాలు పెంపొందించబడతాయని, ఆపద సమయంలో జిల్లా పోలీసు యంత్రాంగాన్ని



సంప్రదించే అంత శక్తి లభిస్తుందని, మహిళలకు ఎల్లవేళలా అందుబాటులో జిల్లా షీ టీం బృందాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎలాంటి ఆపద సమయంలోనైనా డయల్ 100 లేదా ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించాలని సూచించారు. మహిళల పట్ల జరుగు నేరాలను తగ్గించడానికి జిల్లాలో వినూత్నంగా ఇలాంటి కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని మహిళల్లో విద్యార్థినిలల్లో చైతన్యం తీసుకొని వచ్చి అన్ని రంగాల్లో ముందుండాలని సదుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య శిభిరం



పెద్దవూర :అమృత్ తెలంగాణ: పెద్దవూర మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం మండల వైద్యాధికారి కొమ్మగోని నగేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరం నందు 80 మందికి బాల బాలికలకు ఉపాధ్యాయులకు ఉపాధ్యాయేతర సిబ్బంది కూడా ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా జ్వర పీడితులు ఎవరు కూడా నమోదు అవ్వలేదని, జలుబు దగ్గుకు 20 మందికి చికిత్స చేయడం జరిగింది. అంతే కాకుండా మిగతా వారికి కూడా చిన్న వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది. బాల బాలికలకు ఆరోగ్య విషయాల మీద అవగాహన డాక్టర్ నగేష్ అవగాహన కల్పించారు.విద్యార్థులకు జ్వరము అస్వస్థత వస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని ప్రత్యేకంగా తెలియజేయడం జరిగింది. ముందుస్తు జాగ్రత్తల

చర్యలలో భాగంగా ఆల్ఫా సైపర్ మైత్రిన్ అనే దోమల మందును హాస్టల్ వంటశాల, పాఠశాల ఆవరణ లోపల పిచికారి చేయడం జరిగింది అని డాక్టర్ నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శ్రీనివాస్, సూపర్ వైజర్లు సువర్ణ కుమారి, ఎం ఎల్ హెచ్ ఓ త్రివేణి, ఏఎన్ఎం లు నిర్మల, రజిత పాల్గొన్నారు.

# పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థికి సైకిల్ అందచేత..

జన్నారం :అమృత్ తెలంగాణ: మండలంలోని అక్కపెల్లి గూడ, పొనకల్ లోని ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థికి పిసిఆర్ (పూర్ణచందర్రావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరుపేద కుటుంబానికి చెందిన జాదవ్ ఉమేష్ అనే విద్యార్థికి సైకిల్ అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ.. ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్,




మూల భాస్కర్ గౌడ్, గంగన్న, చింతల సతీష్, రాజన్న, స్కూల్ హెడ్ మాస్టర్లు జాజల శ్రీనివాస్, పాల్గొన్నారు.

# చీరందంలో రెజీనా క్లీన్ అండ్ గ్రీన్!



అయితే రెజీనా చీర ధరించడానికి ఇక్కడో ప్రత్యేకత ఉంది. బీచ్ లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా బీచ్ లో ఉన్న చెత్తా చెదారం చేతికి గ్లౌవ్స్ వేసుకుని క్లీన్ చేస్తోంది. చెన్నై బ్యూటీ రెజీనా షెడ్యూల్ ఎంత బిజీగా ఉందో తెలిస్తే స్టన్ అవ్వాల్సిందే. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు సినిమాలు చేస్తోంది. గతేడాది మూడు రిలీజ్ లతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అంతకు ముందు ఏడాది నాలుగు రిలీజ్ లతో థియేటర్లో కనిపించింది. మరి ఇందులో విజయాలు ఎన్ని అంటే బూతద్దం పెట్టి వెతికినా ఒక్క విజయం కూడా కనిపించడదు. మరి 2024 లో పరిస్థితి ఏంటి? అంటే ఆ రెండు సంవత్సరాలను మించి సినిమాలు చేస్తోంది. మరో క్రేజీ కాంబో షురూ ప్రస్తుతం ఆరు సినిమాలు చేతిలో ఉన్నాయి. తమిళ్..హిందీలో కలిపి అన్ని సినిమాలకు కమిట్ అయింది. అయితే వీటిలో 'ఉత్సవం' అనే తెలుగు సినిమా ఒకటి ఉంది. కానీ ఇది డిలే అవుతోన్న ప్రాజెక్ట్. దాంతో సంబంధం లేకుండా రెజీనా మిగతా సినిమాలతో బిజీగా ఉంది. దాదాపు 17 ఏళ్లగా ఇండస్ట్రీలో ఇలా జర్నీ కొనసాగించడం అంటే చిన్న విషయం కాదు. సక్సెస్ లుంటే తప్ప అవకాశాలు రాని రోజుల్లో రెజీనా మాత్రం అందుకు భిన్నంగా సినిమా అవకాశాలు అందుకుంటుంది.

# జాన్వీ.. ఇప్పుడే అసలు గేమ్ మొదలైంది..


సెకండ్ మూవీగా ఫీ మేల్ ఒరియాంటెడ్ కథతో రియల్ లైఫ్ ఎయిర్ ఫైటర్ గుంజన్ సక్సేనా బయోపిక్ లో జాన్వీ కపూర్ నటించింది అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ జాన్వీ కపూర్. మొదట్లోనే ఆమెకు బ్యాక్ గ్రౌండ్ ద్వారా మంచి అవకాశాలు వచ్చాయి. తండ్రి బోణి కపూర్ కూడా బాలీవుడ్ బడా నిర్మాత కావడంతో జాన్వీ కపూర్ కి కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్ లో మొదటి అవకాశం వచ్చింది. సైరత్ రీమేక్ ధఢక్ తో ఆమె హీరోయిన్ గా అడుగుపెట్టి సూపర్ హిట్ అందుకుంది. సెకండ్ మూవీగా ఫీమేల్ ఒరియాంటెడ్ కథతో రియల్ లైఫ్ ఎయిర్ ఫైటర్ గుంజన్ సక్సేనా బయోపిక్ లో జాన్వీ కపూర్ నటించింది. ఆ మూవీ పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. తరువాత ఈ బ్యూటీ చేసిన సినిమాలు ఏవీ కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. అవన్నీ కూడా బోనీ కపూర్ నిర్మించినవే కావడం విశేషం. కూతురు కెరీర్ కోసం బోణి కపూర్ చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆ సినిమా పడుంటే..! అయితే కూతురుని బాలీవుడ్ లో నిలబెట్టడానికి బోనీ కపూర్ చేసిన ప్రయత్నాలు పెద్దగా సక్సెస్ కాలేదు. ఆ సినిమాలు ఆమెకి ఆశించిన స్థాయిలో



గుర్తింపు తీసుకురాలేదు. అయితే తెలుగులో ఊహించని విధంగా దేవర మూవీలో జూనియర్ ఎన్టీఆర్ కి జోడీగా నటించే అవకాశం ఈ అమ్మడు సొంతం చేసుకుంది. పాన్ ఇండియా లెవల్ లో ఈ మూవీ తెరకెక్కుతోంది. దసరాకి ప్రేక్షకుల ముందుకి రానుంది. మూవీపైన భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇప్పుడు రామ్ చరణ్ కి జోడీగా 16లో జాన్వీ కపూర్ హీరోయిన్ గా ఖరారు అయ్యింది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఈ మూవీ సిద్ధం అవుతోంది. తాజాగా ఓపెనింగ్ కార్యక్రమం జరిగింది. పాన్ ఇండియా లెవల్ లో భారీ బడ్జెట్ తోనే ఈ మూవీ తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇన్ని రోజులు బాలీవుడ్ లో ఎన్ని సినిమాలు చేసిన జాన్వీ కపూర్ కి ఆశించిన గుర్తింపు రాలేదు.

# డబుల్ ఇస్మార్ట్ రెమ్యునరేషన్.. ఇది అసలు మ్యాటర్


ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో డబుల్ ఇస్మార్ట్ మూవీ రామ్ పోతినేని చేస్తున్నాడు. టాలీవుడ్ లో ఎనర్జిటిక్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న నటుడు రామ్ పోతినేని. ఈ జెనరేషన్ యువ హీరోలలో స్టైలిష్ లుక్ తో అమ్మాయిల కలల రాకుమారుడు అనే ఇమేజ్ కూడా రామ్ కి ఉంది. సక్సెస్, ఫెయిల్యూర్ తో సంబంధం లేకుండా అతను సినిమాలు చేసుకుంటూ వెళున్నాడు. ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో డబుల్ ఇస్మార్ట్ మూవీ రామ్ పోతినేని చేస్తున్నాడు. వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ గా డబుల్ ఇస్మార్ట్ తెరకెక్కుతోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాని రామ్ కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అయితే కొన్ని కారణాల వలన ఈ మూవీ షూటింగ్ ఆగింది.



దీనికి రామ్ కారణం అనే ప్రచారం తెరపైకి వచ్చింది. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని తెలుస్తోంది. కేవలం ఆర్థిక సమస్యల కారణంగా కొద్ది రోజులు మూవీ షూటింగ్ వాయిదా వేశారంట. ఆ సినిమా పడుంటే..! ఈ సినిమా కోసం రామ్ రెమ్యునరేషన్ తీసుకోకుండా ప్రాఫిట్ లో షేర్ తీసుకొని చేయడానికి సిద్ధం అయ్యాడు. ముందుగా అడ్వాన్స్ తీసుకొని చేయాలని అనుకున్న కూడా తరువాత నిర్ణయం మార్చుకొని ప్రాఫిట్ షేర్ కి ఒకే చెప్పాడు. దీంతో మళ్ళీ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. అయితే లైగర్ మూవీ ఇంపాక్ట్ డబుల్ ఇస్మార్ట్ మీద పడినట్లు తెలుస్తోంది. వీలైనంత వేగంగా పూరి జగన్నాథ్ ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ చేయడంపై ఫోకస్ చేశాడని తెలుస్తోంది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# వేదిక నడుము మాయ.. బికినీ కంటే ఘాటుగా..



నటిగా కూడా కొన్ని సినిమాలతో అమ్మడు పలు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. రెండు పదుల వయసులోకి రాకముందే సినిమా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన అందాల వేదిక భాషతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళుతోంది. ఈ బ్యూటీకి ఇప్పటివరకు ఇండస్ట్రీలో సాలిడ్ హిట్ అయితే పడలేదు. కానీ గ్లామరస్ బ్యూటీగా మాత్రం మంచి గుర్తింపు అయితే అందుకుంటుంది. నటిగా కూడా కొన్ని సినిమాలతో అమ్మడు పలు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. అయితే ఆమె బ్యాడ్ లక్ ఏమిటో కానీ పెద్ద సినిమాలలో అవకాశాలు మాత్రం అస్సలు రావడం లేదు. ఇక ఎ మాత్రం ఖాళీగా ఉండకుండా అమ్మడు ప్రతి ఏడాది రెండు లేదా అంతకంటే ఎక్కువ సినిమాలు చేసుకుంటూ కనిపిస్తోంది. అలాగే నిత్యం సోషల్ మీడియాలో కూడా తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తోంది. ఆ సినిమా పడుంటే..! రీసెంట్ గా ఈ బ్యూటీ పోస్ట్ చేసి కొన్ని ఫోటోలు చూస్తే స్టన్ అవ్వాల్సిందే. ముఖ్యంగా తన నడుము అందాలతో ప్రతిసారి అమ్మడు సరికొత్తగా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. ఇటీవల మరోసారి ఈ బ్యూటీ తన నడుముతో ఫోటోలకు ఫోజు ఇచ్చిన విధానం కుర్రాళ్ళ మనసులను దోచేసింది. గతంలో బికినీలో కూడా దర్శనమిచ్చిన ఈ బ్యూటీ ఎప్పటికప్పుడు సరికొత్తగా కనిపిస్తోంది అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక వేదిక మహారాష్ట్రలో పుట్టి పెరిగింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com